నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శనివారం
14 ఫిబ్రవరి
2026

కల్వకుర్తి పురపాలికను కైవసం చేసుకున్న కాంగ్రెస్

కల్వకుర్తి, ఫిబ్రవరి 13 (నినాదం): కల్వకుర్తి పురపాలిక రెండో సాధారణ ఎన్నికల ఫలితాలు శుక్రవారం పట్టణంలోని బిఇడి కళాశాలలో ఎన్నికల అధికారులు ప్రకటించారు. కల్వకుర్తి పురపాలికను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మొత్తం 22 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ 13 స్థానాల్లో విజయం సాధించింది. బిజెపి -5, బీఆర్ఎస్-3, స్వతంత్ర అభ్యర్థి ఒక వార్డులో విజయం సాధించాయి. గెలుపొందిన అభ్యర్థులు

1. వార్డు బిజెపి శ్రీరాములు
2. వార్డు బిజెపి రేణక
3. వార్డు బిఆర్ఎస్ రాము కేతావత్
4. వార్డు కాంగ్రెస్ హుమ్లి హనుమ నాయక్
5. వార్డు కాంగ్రెస్ కరుణాకర్ రెడ్డి
6. వార్డు కాంగ్రెస్ పుట్ట రేణుక
7. వార్డులో కాంగ్రెస్ రత్నమాల ఆనంద్ కుమార్
8. వార్డు స్వతంత్ర కోడెల లలిత గణేష్
9. వార్డు కాంగ్రెస్ ఎల్లమ్మ చిత్తారి
10. వార్డు కాంగ్రెస్ ఎజాస్
11. వార్డు బిజెపి ఎనుగొండ రామకృష్ణ
12. వార్డు బిజెపి గుర్రాల జ్యోతి రాంభూపాల్ రెడ్డి
13. వార్డు బిజెపి నరసింహ
14. వార్డు బిఆర్ఎస్ బావండ్ల మంజుల
15. వార్డు కాంగ్రెస్ కుడుముల అస్మిత చంద్రకాంత్ రెడ్డి
16. వార్డు కాంగ్రెస్ లలిత కిరణ్ కుమార్ రెడ్డి
17. వార్డు కాంగ్రెస్ షాన్ వాజ్ ఖాన్
18. వార్డు కాంగ్రెస్ నాజియ మక్బుల్
19. వార్డు బిఆర్ఎస్ షాహెద్
20. వార్డు కాంగ్రెస్ చిమ్ముల లలిత శ్రీకాంత్ రెడ్డి
21. వార్డు కాంగ్రెస్ మబ్బు రామరాజు
22. వార్డు కాంగ్రెస్ రాజేష్ లు

గెలుపొందిన్నారు.

స్వతంత్రుల చేతిలో భైంసా మున్సిపల్ పీఠం

భైంసా మున్సిపాలిటీలో పోటాపోటీ
ఏ పార్టీకీ దక్కని మెజారిటీ.. కింగ్ మేకర్లుగా స్వతంత్రులు!

నిర్మల్ ప్రతినిధి,(భైంసా) ఫిబ్రవరి13.(నినాదం): నిర్మల్ జిల్లాలోని కీలకమైన భైంసా మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు రాజకీయ వర్గాల్లో పెను సంచలనాన్ని సృష్టించాయి. ఉదయం నుండి అత్యంత ఉత్కంఠ భరితంగా సాగిన కౌంటింగ్ ప్రక్రియలో ఏ పార్టీకి కూడా మున్సిపల్ పీఠాన్ని అధిరోహించడానికి అవసరమైన స్పష్టమైన మెజారిటీ లభించలేదు. మొత్తం 26 వార్డులు ఉన్న ఈ మున్సిపాలిటీలో మ్యాజిక్ ఫిగర్ 14 కాగా, ఏ ప్రధాన పార్టీ కూడా ఆ మార్కును చేరుకోలేకపోయింది. దీంతో భైంసా పురపాలక పీఠం హంగ్ దిశగా సాగుతోంది. ఈ ఎన్నికల్లో ఓటర్లు విలక్షణమైన తీర్పునిస్తూ ఏడుగురు స్వతంత్ర అభ్యర్థులను గెలిపించి, వారిని కింగ్ మేకర్లుగా మార్చారు. ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే, గతంలో గట్టి పట్టున్న ఎంఐఎం ఈసారి 12 వార్డులతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. అయితే మెజారిటీకి రెండు సీట్ల దూరంలో నిలిచిపోయింది. మరోవైపు భారతీయ జనతా పార్టీ 6 వార్డులను కైవసం చేసుకుని తన ఉనికిని చాటుకుంది. కాంగ్రెస్ పార్టీ కేవలం ఒక్క స్థానంతో సరిపెట్టుకోగా, అధికార బిఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికల్లో బోణీ కొట్టలేకపోయింది. ఈ ఎన్నికల్లో అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమిటంటే, ప్రధాన పార్టీల అభ్యర్థులను కాదని ఏడుగురు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించడం. ముఖ్యంగా ఎంఐఎం, బిజెపి పార్టీల నుండి టికెట్ దక్కక రెబల్స్‌గా పోటీ చేసిన వారే అత్యధికంగా విజయం సాధించినట్లు తెలుస్తోంది. విజేతల వివరాల్లోకి వెళ్తే.. ఎంఐఎం తరపున అబ్దుల్ ఖాదర్, మహ్మద్ అమీర్, తబ్రిమ్ బేగం, నెహ చిన్, దగ్గే నమ్రత, పర్జన బేగం, ఫైజుల్లా ఖాన్, నజీర్ హమ్మద్, కదిరా బేగం, రోహ సుల్తానా, మహ్మద్ జబీర్ హమ్మద్, మరియు మహ్మద్ అబ్దుల్ మజిత్ విజయం సాధించారు. బిజెపి అభ్యర్థులుగా అమోల్, చింతపండు రజిత, చెర్ల సుభాష్, దగ్గే శ్రీకాంత్, నిమ్మల ప్రవీణ్, అల్లెం లక్ష్మి జయకేతనం ఎగురవేశారు. ఇక స్వతంత్రులుగా బరిలోకి దిగిన రామబాయి, రాధికా, వాడ్నపు శ్రీనివాస్, ధర్మవరం శ్రీనివాస్ (వాసు), తుమ దత్తు, ఫరీం బేగం, బిబి కుతిజ సిద్దికు తమ తమ వార్డుల్లో పాగా వేశారు. 26వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి ఫిర్దోజ్ బేగం విజయం సాధించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఏడుగురు స్వతంత్ర అభ్యర్థుల మద్దతు ఎవరికి ఉంటే వారే భైంసా మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోనున్నారు. ఎంఐఎంకు మరో ఇద్దరి మద్దతు అవసరం కాగా, బిజెపి కూడా స్వతంత్రులను కలుపుకుని పీఠం కోసం ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే గెలిచిన స్వతంత్ర అభ్యర్థుల కోసం ప్రధాన పార్టీలు గాలం వేస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో పట్టణంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. మరోపక్క పోస్టల్ బ్యాలెట్ ఫలితాల్లో కాంగ్రెస్ కొంత ఆధిక్యం చూపినప్పటికీ, వార్డుల వారీగా ఆ పార్టీ ఆశించిన ఫలితాలను సాధించలేకపోయింది. ఈ ఉత్కంఠ మధ్య భైంసా మున్సిపల్ చైర్మన్ గిరి ఎవరిని వరిస్తుందో వేచి చూడాలి.

అశ్వారావుపేట మున్సిపల్లో హస్తం పార్టీ ఆధిపత్యం

22 వార్డులకు 17 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం
ఫలించిన ఎమ్మెల్యే జారె కృషి

దమ్మపేట, ఫిబ్రవరి 13(నినాదం): అశ్వరావుపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సొంతం చేసుకుంది. నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలో తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం పట్ల పార్టీ శ్రేణులు కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు. మొత్తం 22 వార్డులలో 17 మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందగా, బీఆర్ఎస్ పార్టీ నుండి ఇద్దరు అభ్యర్థులు గెలుపొందారు. బీజేపీ పార్టీ నుండి ఒక అభ్యర్థి గెలుపొందగా, స్వతంత్ర అభ్యర్థులుగా ఇద్దరు గెలుపొందారు. 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దేరంగుల ప్రసాద్, 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దగ్గుమల్ల మౌనిక, 3వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిన్నంశెట్టి శ్రీను, 4వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కట్టా శ్రీను సింధుజ, 5వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కొట్టే నాగ సునీత, 6వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి జూపల్లి శశికళ, 7వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి కొల్లి రవికిరణ్, 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి రెహానా, 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కారం కనకదుర్గ, 10వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మిండా హరిబాబు, 11వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి నార్లపాటి మహేష్, 12వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి రమ్య, 13వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి జూపల్లి రమేష్ బాబు,14వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి భూక్య ఉదయ జ్యోతి, 15వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మోర్ల రాజేశ్వరి, 16వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి దండా బత్తుల ఆదిలక్ష్మి, 17వ వార్డు బిజెపి అభ్యర్థి గుంట గీతా శ్రీ, 18వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి తిరుమల శెట్టి వెంకన్న, 19వ వార్డు స్వతంత్ర అభ్యర్థి జీనుగు రవీంద్ర కుమార్, 20వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి షేక్ నూర్జహాన్, 21వ వార్డు స్వతంత్ర అభ్యర్థి నార్లపాటి మౌనిక, 22వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నార్లపాటి దివాకర్ లు గెలుపొందారు. తమ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా రాత్రి పగలు తేడా లేకుండా ప్రచారం చేసి అభ్యర్థులను గెలిపించిన యంగ్ డైనమిక్ లీడర్ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రశంసలు వెలువెత్తుతున్నాయి.

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మాపై బాధ్యత పెంచారు

అభివృద్ధి సంక్షేమానికి ప్రజలు పట్టం కట్టారు
ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
డిసిసి అధ్యక్షుడు కొత్త కాపు శివసేనారెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 13 (నినాదం) : వనపర్తిమున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ప్రజలు మాపై బాధ్యతను పెంచారని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, డిసిసి అధ్యక్షుడు కొత్త కాపు శివసేనారెడ్డి లు అన్నారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన 22 మంది అభ్యర్థులు గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయన వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మేఘారెడ్డి శివసేనారెడ్డి లు మాట్లాడుతూ ఇటీవల జరిగిన సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఆదరించారని,ఈ ఎన్నికల్లో 70 కు పైగా మున్సిపల్ చైర్మన్ స్థానాలను కైవసం చేసుకున్నామని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నియంత పాలన, ఇక్కడ భూకబ్జా, అవినీతి పాలను అంతం చేయాలని గత శాసనసభ ఎన్నికల్లో ప్రజలను కోరామని, ప్రజలు స్పందించి కాంగ్రెస్ కు పట్టం కట్టారని చెప్పారు. బిఆర్ఎస్, బిజెపి అక్రమ సంబంధం పెట్టుకున్న ప్రజలు బుద్ధి చెప్పారని తెలిపారు. వనపర్తి, పెబ్బేరు మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం సంతోషకరమని, కాంగ్రెస్ కు గ్రాఫ్ పడిపోలేదని, ప్రజల్లో పెరిగిందని చెప్పారు. బిజెపి దేవుడి పేరు చెప్పుకొని ఓట్లు అడుగుతున్నదని, ప్రజలు వారిని ఎన్నికల్లో తిరస్కరిస్తున్నారని వారు గుర్తు చేశారు. వనపర్తి జిల్లాలో ఉన్న నాలుగు మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్నదని, ఇక్కడ ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారని చెప్పారు. ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతామని చెప్పారు. కాంగ్రెస్ ను ఆదరించి గెలిపించిన సందర్భంగా ప్రజలకు, పార్టీ శ్రేణులకు అభినందనలు తెలుపుతున్నామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

కీసర బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు పోలీస్ వారి విజ్ఞప్తి

కీసర, జనవరి 13, (నినాదం) : కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు తేదీ 13.02.2026 నుండి 18.02.2026 వరకు ఘనంగా నిర్వహించబడనున్నవి. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం, భద్రత దృష్ట్యా క్రింది సూచనలు జారీ చేయబడుతున్నవి: తేదీ 13.02.2026 నుండి 18.02.2026 వరకు జరుగు బ్రహ్మోత్సవాల కాలంలో ఎలాంటి ప్రత్యేక పాసులు జారీ చేయబడవు. కీసరగుట్ట పైకి ఎలాంటి వాహనాలు అనుమతించబడవు. ప్రతి భక్తుడు తప్పనిసరిగా నిర్దేశిత క్యూలైన్ ద్వారా మాత్రమే దర్శనానికి వెళ్లవలెను. వాహనాదారులు తమ వాహనాలను కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే నిలిపివేయవలెను. ట్రాఫిక్ రద్దీ నివారణార్థం ప్రజలు వీలైనంత వరకు ప్రభుత్వ రవాణా సౌకర్యాలను వినియోగించుకోవాలి. కీసరగుట్ట కమాన్ నుండి అన్ని పార్కింగ్ ఏరియాల నుండి ఆలయం వరకు ప్రత్యేక ఉచిత షటిల్ బస్ సర్వీసులు ఏర్పాటు చేయబడినవి. భక్తులు ఈ సర్వీసులను వినియోగించుకోవలెను. పోలీస్ సూచనలు అతిక్రమించి భక్తులకు ఇబ్బంది కలిగేలా ఎవరైన అనుచితంగా ప్రవర్తించినచో వారిపై చట్ట రీత్యా చర్య తీసుకోబడును, శివరాత్రి పర్వదినాన భక్తులందరికీ సాఫీగా శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శనం కలిగే విధంగా అదనపు క్యూలైన్లు, తాగునీరు, వైద్య సహాయం, సహాయక సిబ్బందిని ఏర్పాటు చేయబడినది. అందువల్ల ప్రజలందరూ పై సూచనలను గమనించి, పోలీస్ శాఖకు సహకరించి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయగలరని మనవి చేస్తున్నామని తెలిపారు.

పత్తిపాకలో కాంగ్రెస్
శ్రేణుల సంబరాలు

ధర్మారం ఫిబ్రవరి 13 (నినాదం) : మండలాల్లోని పత్తిపాక గ్రామంలో ధర్మపురి పురపాలక ఎన్నికల్లో 15 వార్డులకు 15 వార్డులు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారు ఈరోజు పత్తిపాక బస్టాండ్ చౌరస్తాలో గ్రామ శాఖ అధ్యక్షుడు బద్దం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు ఉత్సాహంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు స్థానిక శాసనసభ్యుడు మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో మందాల శ్రావణి, హరీష్, పత్తిపాక సింగిల్ విండో చైర్మన్ నోముల వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ మల్లేశం, జోగుల కొమురయ్య కర్నే నరేష్, సీనియర్ నాయకులు ఏదుల్లఅంజయ్య, బద్దం మోహన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, నరసింహారెడ్డి, గంగారెడ్డి, జలంధర్ కోయడ లక్ష్మణ్, చిలుక ఎల్లయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలకు ఆలయాల ముస్తాబు

చింతపల్లి, ఫిబ్రవరి 13 (నినాదం) మండలంలోని కుర్మేడ్, గడియ గౌరారం, తీదేడు , నెల్వలపల్లి, గోడకొండ్ల, గ్రామాలతోపాటు మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాలు మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబయ్యాయి. మండల కేంద్రంలో ఈనెల 15వ తేదీన రాత్రి 7 గంటలకు శ్రీ శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు సిద్ధం చేశారు. 15వ తేదీన శ్రీ విఘ్నేశ్వర స్వామి పూజ అంకురార్పణ ధ్వజారోహణం, దేవతల ఆహ్వానం, తదితర కార్యక్రమంలో నిర్వహించడంతోపాటు రాత్రి 7 గంటలకు స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. 16వ తేదీన వేదవతి బృందం చే సుందరాకాండ పారాయణము జరగనుంది. 17వ తేదీన శివ భక్త మార్కండేయ హరికథా కాలక్షేపాన్ని సభా సామ్రాట్ జల్దా జయరాములు నిర్వహించనున్నారు. 18వ తేదీన ఉదయం 6.00 గంటలకు రథోత్సవము, సాయంకాలం దోపోత్సవం, 19వ తేదీన ముగింపు ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు పుండ్రెడ్డి సుమతి నరేందర్ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనుండగా, శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ, పావని దంపతులు ఉత్సవాలకు సంబంధించిన పూలు, పూలదండలను అందించనున్నారు. స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ చైర్మన్ కొమిరి శెట్టి వెంకటయ్య కోరారు.

నిజామాబాద్ కార్పొరేషన్‌లో
ఏ పార్టీకి రాని మెజార్టీ

ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్‌దే ఆధిపత్యం
కామారెడ్డిలో బీఆర్ఎస్ మద్దతే కీలకం

నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 13 (నినాదం) : ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో అతిపెద్దదైన మున్సిపాల్ కార్పొరేషన్ లో ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాలేదు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని ఒక కార్పొరేషన్, 7 మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికలలో 6 మున్సిపాలిటీలను గెలుచుకుంది. నిజామాబాద్ మున్సిపల్ కార్పోరషన్ లో 28 స్థానాలతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీ 18 స్థానాలు, ఎంఐఎం పార్టీ 13 స్థానాలను, బీఆర్ఎస్ 1 స్థానాన్ని గెలుచుకుంది. కాంగ్రెస్ కు, ఎంఐఎంకు మద్దతు ఇచ్చిన మ్యాజిక్ ఫిగర్ స్థానాలు మాత్రం పొందలేకపోతుంది. నిజామాబాద్ మేయర్ స్థానం దక్కాలంటే కచ్చితంగ ఎక్స్ ఆఫిషియో ఓట్లే కీలకమయ్యాయి. కామారెడ్డిలోనూ ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాలేదు. కామారెడ్డిలో 49 స్థానాలు ఉండగా 19 స్థానాలను కాంగ్రెస్ పార్టీ, 16 స్థానాల్లో బీజేపీ, 11 బీఆర్ఎస్, ముగ్గురు స్వతంత్రులు గెలిచారు. కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ కైవసం కావాలంటే బీజేపీ, కాంగ్రెస్ లకు బీఆర్ఎస్ మద్దతు తప్పనిసరి అయింది. ఈ నెల 16న జరిగే మేయర్, చైర్మన్ల ఎన్నికల వరకు అభ్యర్థులను కాపాడుకునేందుకు క్యాంప్ రాజకీయాలకు తెర లేపింది. కాంగ్రెస్ పార్టీ బోధన్, బాన్సువాడ, ఎల్లారెడ్డి, ఆర్మూర్, భీంగల్, బిచ్కుంద మున్సిపాలిటీలలో స్పష్టమైన మెజార్టీతో గెలుచుకోవడంతో ఆయా మున్సిపాలిటీపై కాంగ్రెస్ జండా ఎగురడం ఖాయమైంది. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 60 డివిజన్ లకు గాను కాంగ్రెస్ 18, బీజేపీ 29, ఎంఐఎం 12, బీఆర్ఎస్ 1 స్థానాలు గెలుపొందారు.ఆర్మూర్ మున్సిపాలిటీలో మొత్తం 36 వార్డులకు 19 కాంగ్రెస్, 8, బీజేపీ, 5 బీఆర్ఎస్, 3 స్వతంత్రులు, 1 ఎంఐఎం గెలుపొందాయి. బోధన్ మున్సిపాలిటీలో మొత్తం 38 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ 17 వార్డుల్లో విజయం సాధించగా, ఎంఐఎం 12 వార్డుల్లో, బీఆర్ఎస్ 5 స్థానాలు, బీజేపీ 3 స్థానాలు, 1 వార్డులో స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు.భీంగల్ మున్సిపాలిటీలో 12 వార్డులకు గాను కాంగ్రెస్ 8 వార్డులు, బీఆర్ఎస్ 4 వార్డులు, బీజేపీ ఒక్క సీటు గెలుచుకోలేకపోయింది. కామారెడ్డి మున్సిపాలిటీలో మొత్తం 49 వార్డులకు కాంగ్రెస్ 19 వార్డులు, బిజెపి 16 వార్డులు, బీఆర్ఎస్ 11 వార్డులు, స్వతంత్రులు 3 వార్డులు గెలుపొందారు. బాన్సువాడలో 19 వార్డులకు గాను కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 3, బీజేపీ 3, ఎంఐఎం 1, స్వతంత్ర అభ్యర్థి 1 గెలుపొందారు.ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులకు గాను ఏకంగా 10 వార్డులను కైవసం చేసుకుంది. మిగిలిన రెండు స్థానాల్లో ఒకటి బీఆర్ఎస్, మరొకటి స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు.బిచ్కుంద మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులకు గాను 10 కాంగ్రెస్ గెలుపొందగా, 2 స్థానాలు బీఆర్ఎస్ గెలుచుకుంది.

మొద్దులగూడెంలో ఘనంగా విజయోత్సవ సంబరాలు

దమ్మపేట, ఫిబ్రవరి 13(నినాదం): అశ్వరావుపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా దమ్మపేట మండలం మొద్దులగూడెం గ్రామంలో విజయో త్సవ సంబరాలు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బేతం రుక్మిణి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ఈ విజయానికి దోహదం చేశాయని, ఈ విజయం ప్రజా ప్రభుత్వానికి బాధ్యత మరింత పెంచిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు ఇదే ఆదరణ చూపుతారని కోరుకుంటూ, ఇంతటి విజయాన్ని కాంగ్రెస్ పార్టీకి అందించిన అశ్వరావుపేట మున్సిపాలిటీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. వార్డు మెంబర్లు భూబత్తుల శివ నాగరాజు, రాజిని చెన్నారావు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

మెట్‌పల్లిలో హంగ్ పరిస్థితి...

చైర్మన్ పీఠంపై ముమ్మర రాజకీయ చర్చలు.

మెట్‌పల్లి ఫిబ్రవరి: 13 (నినాదం) : మెట్‌పల్లి మున్సిపల్ ఎన్నికల్లో స్పష్టమైన మెజారిటీ ఏ పార్టీకి రాకపోవడంతో హంగ్ పరిస్థితి నెలకొంది. మొత్తం 26 వార్డుల్లో మ్యాజిక్ ఫిగర్ 14 కాగా, ఏ పార్టీ కూడా ఆ సంఖ్యను చేరుకోలేదు. దీంతో చైర్మన్ పీఠంపై ఉత్కంఠ నెలకొంది.

ఫలితాల గణాంకాలు

బీజేపీ -- 10 స్థానాలు
కాంగ్రెస్ -- 6 స్థానాలు
బీఆర్ఎస్ -- 6 స్థానాలు
స్వతంత్రులు -- 4 స్థానాలు

ఈ నేపథ్యంలో స్వతంత్ర అభ్యర్థుల మద్దతు కీలకంగా మారింది.

బీజేపీ ప్రయత్నాలు....

పది స్థానాల్లో గెలిచిన బీజేపీ చైర్మన్ పదవిపై దృష్టి సారించినట్లు సమాచారం. స్వతంత్ర కౌన్సిలర్లతో పాటు ఇతర పార్టీల అసంతృప్త సభ్యులతో చర్చలు కొనసాగిస్తున్నట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

కాంగ్రెస్ వ్యూహం...

కాంగ్రెస్ పార్టీ కూడా స్వతంత్రులతో మంతనాలు జరుపుతోంది. అధికార పార్టీగా ఉండటంతో పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తోంది. అవసరమైతే బీఆర్ఎస్ మద్దతు కోరే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

బీఆర్ఎస్ పాత్ర....

ఆరు స్థానాలు సాధించిన బీఆర్ఎస్ సమీకరణాల్లో కీలకంగా మారింది. ఎటు వైపు మద్దతు ఇస్తుందన్నది చైర్మన్ ఎన్నికలో ప్రభావం చూపనుంది.

నిర్ణాయకంగా స్వతంత్రులు...

నలుగురు స్వతంత్ర కౌన్సిలర్ల నిర్ణయం చైర్మన్ ఎన్నికలో తేల్చిచెప్పే అంశంగా మారింది. వ్యక్తిగత, రాజకీయ సమీకరణాలు కీలక పాత్ర పోషించే అవకాశముంది. మరో రెండు మూడు రోజుల్లో చైర్మన్ ఎన్నిక జరగనుండగా మెట్‌పల్లి రాజకీయాలు మరింత ఉత్కంఠభరితంగా మారాయి. చైర్మన్ పీఠం ఎవరి చేతికి వెళ్తుందన్నది ఆసక్తిగా మారింది.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం
14 ఫిబ్రవరి
2026

నిరూపయోగం.. మూలమలుపుకు అవాంతరం

గుండాల, ఫిబ్రవరి 13 (నినాదం): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సమీపంలో గత కొన్ని సంవత్సరాల నుండి ఒకప్పటి ప్రభుత్వ పశు వైద్యశాల సేవలను అందించి ఇప్పుడు నిరూపయోగంగా శిథిలావస్థలో దర్శనమిస్తుంది. ఇదే దారిలో పస్రా మీదుగా వరంగల్, మేడారం, అలాగే మొన్న జరిగిన తెలంగాణ మహా కుంభమేళ మేడారానికి కొన్ని వందల వాహనాలు ఈ దారి గుండా ప్రయాణం చేశాయి. మూలమలుపుకు ప్రమాదభరితంగా అడ్డుగా నిరూపయోగంగా శిథిలావస్థలో ఉన్న పశు వైద్యశాలకు తోడు దాని ఎదురుగా ఉన్న మరుగుదొడ్డి రోడ్డుకు ఆనుకొని ఉండడంతో ఈ దారి మరింత ఇరుకుగా మారి ప్రమాదానికి నిలయంగా మారడంతో వాహనదారులు నిత్యం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇప్పటివరకూ కూడా ఏ ఒక్క అధికారి కానీ, గ్రామపంచాయతీ వారు కానీ ఈ సమస్యపై దృష్టి పెట్టకపోవడంతో ముమ్ముందు పెను ప్రమాదాలు చోటు చేసుకునే పరిస్థితి ఏర్పడింది. శిథిలావస్థలో ఉన్న పశు వైద్యశాలను తొలగించి ఆ స్థలంలో మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు, ఆసుపత్రికి వచ్చే రోగులకు పబ్లిక్ టాయిలెట్లను నిర్మించాలని స్థానికులు, ప్రజలు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు. గుండాల నుండి పస్రా, వరంగల్ వెళ్లే ప్రధాన రహదారి ఇలా ప్రమాదభరితంగా ఉండడంతో వాహనాదారులు ఏమాత్రం అజాగ్రత్త వహించిన భారీ మూల్యం చెల్లించక తప్పదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదాల వల్ల ప్రాణనష్టం జరగకముందే ఈ సమస్యను పరిష్కరించాలని స్థానికులు, మండల ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులు లక్ష్యంను చేరుకునేందుకు ఏకాగ్రత అవసరం ఏయంవో ప్రభాకర్రెడ్డి

పాలేరు ఫిబ్రవరి 13(నినాదం) : విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యం ను చేరుకునేందుకు ఏకాగ్రత చాలా అవసరమని విద్యాశాఖ ఏయంవో ప్రభాకర్రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో పీఎంఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యాశాఖ సహకారంతో పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం మోటివేషన్ మరియు కెరీర్ గైడెన్స్ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటా డారు.గ్రామీణ విద్యార్థుల కోసం పీఎంఆర్ ట్రస్టు చేస్తున్న విద్యా సేవా కార్యక్రమాలు అభినందనీయం అన్నారు. విద్యార్థులు వాటిని వినియోగించుకుని ఉన్నత స్థానాలు సాధించాలని సూచించారు. , క్రమ శిక్షణ, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని అన్నారు. పోటీ ప్రపంచంలో ముందుంజ లో నిలిపేందుకు ప్రేరణాత్మక సందేశం 'అన్నారు. విద్యారంగం అభివృద్ధి కి ట్రస్టు చేపడుతున్న కార్యక్రమాలు అదుపాయం అన్నారు రాధాస 400 మంది విద్యార్థులు, పాల్గొన్నారు. ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులు ఉన్నత చదువులు

కొనసాగించేందుకు ట్రస్టు పూర్తి స్థాయి లో సహకరిస్తుందని అధ్యక్షుడు రవి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, ట్రస్టు నిర్వహాకులు

ప్రగతి, ప్రసాద్, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్

కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ కొనసాగిన ఓట్ల లెక్కింపు

నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 13 (నినాదం) : మున్సిపల్ ఎన్నికలలో కీలకమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిజామాబాద్ జిల్లాలో ప్రశాంతంగా కొనసాగింది. జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు ఆర్మూర్, బోధన్, భీంగల్ మున్సిపాలిటీల పరిధిలో పోలైన ఓట్లను సంబంధిత కౌంటింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ శుక్రవారం లెక్కింపు జరిపారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌంటింగ్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కొనసాగగా, బోధన్ మున్సిపల్ కౌంటింగ్ విజయ మేరీ హైస్కూల్ లో, ఆర్మూర్ మున్సిపల్ ఓట్ల లెక్కింపు ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, భీంగల్ మున్సిపాలిటీ ఓట్లను భీంగల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో కొనసాగింది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి నేతృత్వంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహాత్తో, అభిగ్యాన్ మాల్వీయ, ఎన్నికల అబ్జర్వర్ సీహెచ్. సత్యనారాయణ రెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇతర జిల్లా అధికారులు కౌంటింగ్ ప్రక్రియను నిశిత పర్యవేక్షణ జరిపారు. ఉదయం 7.00 గంటల నుండే కౌంటింగ్ కోసం సన్నాహాలు చేపట్టారు. ఎన్నికల పరిశీలకులు, అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో కలెక్టర్ నేతృత్వంలో కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ నిర్వహించి, ఆ జాబితా ప్రకారంగా సిబ్బందిని ఆయా టేబుళ్ల వద్ద ఓట్ల లెక్కింపు బాధ్యతలు కేటాయించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించిన మీదట, స్ట్రాంగ్ రూమ్ ల నుంచి క్రమ సంఖ్యలో బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ హాళ్లకు తరలించి, ఓట్లను లెక్కిస్తూ రౌండ్ల వారీగా ఫలితాలను వెల్లడించారు. ముందస్తుగానే టేబుళ్ల వారీగా కౌంటింగ్ సూపర్వైజర్లు, సహాయకులు, సూక్ష్మ

పరిశీలకులతో పాటు స్ట్రాంగ్ రూంల నుండి వెంటదివెంట బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ హాళ్లకు తరలించేలా అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరుపుతూ ఫలితాలు వెల్లడించారు. మధ్యాహ్నం సమయానికే జిల్లాలోని బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపు పూర్తవగా, అత్యధికంగా 60 డివిజన్లు కలిగి ఉండడం వల్ల నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌంటింగ్ ప్రక్రియ సాయంత్రం వరకు కూడా కొనసాగింది. అన్ని అంశాలను సరిచూసుకున్న మీదట రిటర్నింగ్ అధికారులు ఒక్కో రౌండ్ వారీగా ఫలితాలను వెల్లడించారు. గెలుపొందిన అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారులు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కాగా, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఇతర ఉన్నతాధికారులు కౌంటింగ్ కేంద్రాలను సందర్శిస్తూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియను

పర్యవేక్షించారు. కౌంటింగ్ కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాలలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి, నిషేధాజ్ఞలు అమలు చేశారు. కౌంటింగ్ కేంద్రం లోనికి ఇతరులెవరిని అనుమతించలేదు. కౌంటింగ్ సిబ్బందితో పాటు వివిధ బాధ్యతలు నిర్వర్తించిన సిబ్బందికి ఎంట్రీ పాసులు జారీ చేసినప్పటికీ, వారిని సైతం క్షుణ్ణంగా తనిఖీలు చేసి కౌంటింగ్ విధులకు పంపించారు. సెల్ ఫోన్ లు, వీడియోలు, కెమెరాలను నిషేధించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కౌంటింగ్ ప్రక్రియ సందర్భంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ట్రాన్స్కో సిబ్బంది చర్యలు తీసుకున్నారు. పకడ్బందీ ఏర్పాట్ల నడుమ అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో పూర్తి పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను జరిపించారు.

చేవెళ్ల మున్సిపల్" పీఠం" కాంగ్రెస్ కైవసం

ఉత్కంఠ భరితంగా సాగిన లెక్కింపు లెక్కింపు

కాంగ్రెస్11, బిఆర్ఎస్4, బిజెపి3 కైవసం

చైర్ పర్సన్ దేవర సమత వెంకటరెడ్డి అత్యధిక మెజార్టీ

చేవెళ్ల ఫిబ్రవరి 13 (నినాదం): చేవెళ్ల నూతనంగా ఏర్పడిన "మున్సిపాలిటీ", ఎన్నికల లో అధికార కాంగ్రెస్ పార్టీ, మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంది. శుక్రవారం చేవెళ్ల ఫారం కాలేజీలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ హోరాహోరీగా జరిగింది.చేవెళ్ల మున్సిపాలిటీలో మొత్తం 18 వార్డుల్లో 59 మంది పోటీ చేశారు. మొదటి రౌండ్ లో టిఆర్ఎస్ స్పీడ్ పెంచి 4, వార్డుల్లో గెలుపొందగా, కాంగ్రెస్ 4 కైవసం చేసుకుంది, బిజెపి 1, గెలవగా రెండవ రౌండ్లో బిజెపి 2 కాంగ్రెస్ 7 గెలుపొందింది. మొత్తం బి ఆర్ ఎస్ 4, బిజెపి3, కాంగ్రెస్ 11 గెలుపొందగా మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ 16 వ అభ్యర్థి దేవర సమత 707 అత్యధిక ఓట్లు సాధించి మొదటి స్థానంలో నిలిచారు..
13 వ వార్డు అభ్యర్థి రాములు గౌడ్ 411 సాధించి రెండవ స్థానంలో నిలిచారు.
11 వ వాడు అభ్యర్థి పైన మధుసూదన్ రెడ్డి 390 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు..
గెలుపొందిన ఆయా పార్టీల నాయకులు సంబరాల్లో మునిగిపోయారు.. మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి కౌంటింగ్ హాలు నుంచి చేవెళ్ల పట్టణ కేంద్రంలోని వెంకటేశ్వర ఆలయం వద్దకు ర్యాలీతో వెళ్లారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చేవెళ్ల మున్సిపల్ లొ గెలుపొందిన వారి వార్డుల వివరాలు

1 వ వార్డు మల్లేష్ బీఆర్ఎస్ 236,

2వ వార్డు డప్పు సువర్ణ చందు బీఆర్ఎస్ 198,

3వ వార్డు కరికే మీనాక్షి బీజేపీ 217,

4వ వార్డు మాధవి యాదిరెడ్డి కాంగ్రెస్ 388,

5వ వార్డు శ్రీనివాస్రెడ్డి బీఆర్ఎస్ 126,

6వ వార్డు సుచిత్ర బల్వంత్రెడ్డి కాంగ్రెస్ 13,

7వ వార్డు కురువ మంగమ్మ బీఆర్ఎస్ 147,

9వ వార్డు తాళ్లపల్లి నర్సింలు కాంగ్రెస్ 106,

10వ వార్డు పెద్దోళ్ల దయాకర్ బీజేపీ,

12వ వార్డు మీనాక్షి అనంతరెడ్డి బీజేపీ13,

8వ వార్డు డి. గోపాల్రెడ్డి కాంగ్రెస్ 317,
11వ వార్డు మధుసుధన్రెడ్డి కాంగ్రెస్ 390,
13వ వార్డు కాసుల రాముగౌడ్ కాంగ్రెస్ 411,
14వ వార్డు మద్దెల శ్రీను కాంగ్రెస్ 78,
15వ వార్డు బండారి శైలజా ఆగిరెడ్డి 333,
16వ వార్డు దేవర సమతా వెంకట్రెడ్డి కాంగ్రెస్ 707,
17వ వార్డు ఎం. కృష్ణానాయక్ కాంగ్రెస్ 374,
18వ వార్డు మంగళి కళ్యాని యాదగిరి 93, వంటి మెజారిటీతో వారు గెలుపొందారు..

కాంగ్రెస్: 11 బీఆర్ఎస్ 4, బీజేపీ 3 వార్డులు గెలుపొందారు. మెజారిటీ వార్డులను కైవసం చేసుకోవడంతో చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ పీఠం కాంగ్రెస్ ఖాతాలో చేరింది. పార్టీలోని అంతర్గత ఒప్పందం ప్రకారం, 16వ వార్డు నుంచి గెలుపొందిన దేవర సమత వెంకట్రెడ్డికి మున్సిపల్ చైర్మన్ పదవి దక్కే అవకాశం ఉంది. గతంలో దేవర వెంకట్రెడ్డి పీఏసీఎస్ చైర్మన్గా సేవలు అందించడం, స్థానికంగా ఉన్న బలమైన మద్దతు వారికి కలిసొచ్చింది...

గ్రామాభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ పాలు పంచుకోవాలి

హైద్రాబాద్ ట్రాఫిక్ డిప్యూటీ కమీషనర్ రామదాసు

పాలేరు ఫిబ్రవరి 13(నినాదం) : గ్రామాభివృద్ధి లో ప్రతీ ఒక్కరూ పాలుపంచుకోవాలని హైద్రాబాద్ ట్రాఫిక్ డిప్యూటీ కమీషనర్ తేజావత్ రామదాసు సూచించారు.నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా పంచాయతీ సర్పంచ్ ధీరావత్ అశోక్ రాణి పాలకవర్గం ను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మంగాపురంతండా వాసి గా అభివృద్ధిలో తన వంతు భాగస్వామ్యం అవుతానని పేర్కొన్నారు. పుట్టిన గ్రామం ను అభివృద్ధి చేసుకోవటం కోసం ఎక్కడ ఉన్న వారంతా ఓకే తాటి పైకి రావాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రజలు ఇచ్చిన అవకాశం ను వినియోగించి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి 'చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్య సోసైటీ ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సోసైటీ మాజీ అధ్యక్షుడు బాలాజీ, మాజీ ఎంపీటీసీ తేజావత్ అరుణ, కోటేశ్వరరావు, రమణ, మోహన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

విద్యార్థినులే ఉపాధ్యాయులు, అధికారులుగా మెరిసిన వేళ

ప్రతిభకు బహుమతుల వర్షం

నల్లబెల్లి, ఫిబ్రవరి 13 (నినాదం): వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో మూడు చుక్కలపల్లి గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులే ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా, వివిధ పరిపాలనా అధికారులుగా బాధ్యతలు స్వీకరించి పాఠశాల నిర్వహణను చేపట్టారు. ఒక రోజు పాటు పూర్తిస్థాయి బాధ్యతలను స్వీకరించిన విద్యార్థినులు తమ ప్రతిభ, నాయకత్వ లక్షణాలు, బోధనా నైపుణ్యాలతో అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గౌరవ ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్ స్వయం పరిపాలన దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఉపాధ్యాయుల పాత్ర సమాజ నిర్మాణంలో ఎంతో కీలకమని, విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రధాన బాధ్యత వహిస్తారని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని, సమాజంలో ఉన్నత స్థానం సంపాదించాలని విద్యార్థినులకు సూచించారు. అన్ని సబ్జెక్టుల వారీగా విద్యార్థినులు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ వినియోగించి, పాఠ్యాంశాలను సమగ్రంగా బోధించారు. ఉపాధ్యాయుల మాదిరిగానే తరగతి గదిలో క్రమశిక్షణను పాటిస్తూ పాఠాలు చెప్పడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థినుల బోధనలో స్పష్టత, ఆత్మవిశ్వాసం, విషయ పరిజ్ఞానం ప్రతిఫలించింది.ఈ సందర్భంగా హెచ్ఎంగా బాధ్యతలు స్వీకరించిన హారిక సమర్థవంతంగా పాఠశాల కార్యకలాపాలను పర్యవేక్షించారు. కలెక్టర్గా నటించిన తిరుమల, ప్రాజెక్ట్ అధికారిగా బాధ్యతలు నిర్వహించిన డి. అంకిత, డిటిడి వోగా వ్యవహరించిన దివ్యతో పాటు ఇతర పోస్టుల్లో వ్యవహరించిన విద్యార్థినులు చక్కటి ప్రతిభ కనబరిచారు.పోటీ కార్యక్రమాల్లో మెరుగైన బోధన ప్రదర్శించిన విద్యార్థినులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఉపాధ్యాయుల చేతుల మీదుగా అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా శ్రీ రామయ్య, ఎన్. రమాదేవి, పి. పద్మ, బి. హాట్టి, జె. జుములాల్ వ్యవహరించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతా భావం, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థినులకు ఒక కొత్త అనుభవాన్ని, భవిష్యత్తుకు మార్గదర్శకమైన పాఠాన్ని అందించిందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గిరిజన పాఠశాల విద్యా బోధకులు తదితరులు పాల్గొన్నారు

గ్రామ అభివృద్ధి దిశగా మరో ముందడుగు కొండాపూర్లో కరెంట్ లైన్లు విస్తరణ

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఏర్పాట్లు

తప్పుడు ప్రచారాలు మానుకోవాలని సర్పంచ్ హెచ్చరిక



నల్లబెల్లి, ఫిబ్రవరి 13 (నినాదం): వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కొండపురం గ్రామంలో దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొత్త విద్యుత్ సబ్స్టేషన్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ అంబరబోయిన లలిత సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, రైతులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గ్రామంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని కరెంట్ లైన్ల విస్తరణ పనులు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. కొత్త సబ్స్టేషన్ ప్రారంభంతో విద్యుత్ ఒత్తిడి సమస్యలు తగ్గి, నిరంతర సరఫరా అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి ఇది ఎంతో ఉపయోగకరమని, రైతులకు సమయానికి విద్యుత్ అందుతుందని వివరించారు. సబ్స్టేషన్ ప్రారంభోత్సవానికి గ్రామస్థాయిలో విస్తృత ఏర్పాట్లు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గ్రామ ప్రజలు సర్పంచ్ దంపతులను,అభినందించారు. యువ సర్పంచ్ దంపతులు నిత్యం గ్రామ సేవలో ముందుండి అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని పలువురు గ్రామస్తులు తెలిపారు. అయితే, కొంతమంది మండల స్థాయి తెలంగాణ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నాయకులు సబ్స్టేషన్ అంశంపై అసత్య ప్రచారం చేస్తున్నారని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల విషయంలో రాజకీయ విమర్శలు చేయడం సరికాదని, గ్రామ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. తప్పుడు ఆరోపణలు కొనసాగితే ప్రజల్లో విశ్వాసం కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.గ్రామాభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని సర్పంచ్ అంబరబోయిన లలిత సురేష్ స్పష్టం చేశారు.

బైక్ని ఢీ కొట్టిన డీసీఎం బైక్ పై వెళ్తున్న కానిస్టేబుల్ మృతి

మృతి చెందిన వ్యక్తి మునుగోడు పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్

మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మృతుని కుటుంబానికి 10 లక్షలు అందించడంతోపాటు కుటుంబానికి అండగా ఉంటానని హామీ

మునుగోడు, ఫిబ్రవరి 13 (నినాదం): నల్లగొండ మండలం, చందనపల్లి లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్ ని డీసీఎం ఢీకొట్టడంతో బైక్ పై వెళ్తున్న కానిస్టేబుల్ మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తి మునుగోడు పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ పనిచేసే షేక్ తాయూబ్. ఎన్నికల విధులు ముగించుకొని సొంత గ్రామం నకిరేకల్ కి వెళ్తుండగా ఈ ఘటన జరిగింది.మృతినికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. వెంటనే మృతుని కుటుంబానికి రూ.10 లక్షలు అందించడంతోపాటు కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శనివారం 14
ఫిబ్రవరి 2026

ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొన్న
ప్రింట్ మీడియా సభ్యులు



అశ్వాపురం, ఫిబ్రవరి 13 (నినాదం):
మండల పరిధిలోని చింతిరాల కాలనీ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ బేతం రాముశిరీష దంపతుల కుమార్తెలు రిన్షిత, తన్షితల ఓణీల అలంకరణ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి హాజరైన పలువురు ప్రింట్ మీడియా సభ్యులు కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, చిన్నారులు కుటుంబ ఆశీర్వాదాలను ఆసరాగా తీసుకుని మంచి విద్యతో ముందుకు సాగి ఉజ్వల భవిష్యత్తు సాధించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ వేడుక కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల సమక్షంలో ఆనందోత్సవాల మధ్య జరిగింది.

తెలుగు ఫోరంలో జిల్లా
ప్రథమ స్థానం సాధించిన మహేష్..!



పాలేరు ఫిబ్రవరి 13(నినాదం):
తెలుగు ఫోరం ఖమ్మం జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఖమ్మం లో నిర్వహించిన ప్రతిభాపాటవ పరీక్షలో నేలకొండపల్లి విద్యార్థి జిల్లా ప్రథమ స్థానం సాధించారు. శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి తెలుగు టాలెంట టెస్ట్ లో నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన పదో తరగతి విద్యార్థి మహేష్ ప్రతిభ కనపరిచారు. మొదటి బహుమతి తో పాటు, రూ. 5 వేల నగదు ను అందుకున్నారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ,చలపతిరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపగాని రమేష్, తెలుగు టీచర్ ఆర్. మునీశ్రీ తదితరులు విద్యార్థిని అభినందించారు. ఘనంగా సన్మానించారు.

ఊరూరా కాంగ్రెస్ సంబురాలు..!

పాలేరు ఫిబ్రవరి 13(నినాదం)
మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు పట్ల శుక్రవారం ఊరూరా సంబురాలు నిర్వహించారు. మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కోడాలి గోవిందరావు, శాఖమూరి రమేష్, పసుపులేటి శ్రీలత, కడియాల నరేష్ తదితరుల ఆధ్వర్యంలో సంబురాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బాణాసంచాలు కాల్చి.స్వీట్లు పంపిణీ చేశారు. మంగాపురంతండా లో జరిగిన సంబురాలలో సర్పంచ్ ఆశోక్ రాణి ధీరావత్ రాధాకృష్ణమూర్తి, డి.బాలాజీ లు పాల్గొన్నారు. కోనాయిగూడెం సంబురాలలో నాయకులు పెంటమళ్ల పుల్లమ్మ, పాకనాటి కన్నారెడ్డి. తిగుళ్ల భవాని, మేకల ఆర్జున్, చెరుకుపల్లి వెంకటమ్మ, కొత్తపల్లి వీరమ్మ, చెరుకుపల్లి రాజేష్, వుల్లోజి ప్రభుదాసు, మందడి నాగశ్రీను తదితరులు పాల్గొన్నారు

భారీ మెజార్టీతో గెలిచిన
కాంగ్రెస్ అభ్యర్థి చిమ్ముల లలిత శ్రీకాంత్ రెడ్డి

కల్వకుర్తి, ఫిబ్రవరి 13 (నినాదం):
కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల ఫలితాలు బుధవారం వెలువడ్డాయి. ఫలితాలు ప్రారంభమైనప్పటి నుంచి చివరి వరకు కాంగ్రెస్ హవా కొనసాగింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 13 మంది విజయం సాధించారు. 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చిమ్ముల లలిత శ్రీకాంత్ రెడ్డి 716 ఓట్లు పొంది, బిఆర్ఎస్ అభ్యర్థి పై ఏకంగా 510 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు.

ఘనంగా ఆంగ్ల బాషా దినోత్సవం

కమలాపూర్ ఫిబ్రవరి 13 (నినాదం) :
మండలంలోని ఉప్పల్ బాలికల ఉన్నత పాఠశాలలో సరోజిని నాయుడు జన్మదినం పురస్కరించుకుని శుక్రవారం ఆంగ్ల బాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సరోజిని నాయుడు చిత్ర పటానికి పూల మాల వేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు రంగోలి,చిత్రలేఖనం, హ్యాండ్ రైటింగ్, వ్యాస రచన,నాటికలు, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రదానోపాధ్యాయులు వాణి,ఉపాధ్యాయులు రేవతి, సంపత్ కుమార్, రామకృష్ణ,శ్రీధరా చారి,కిరణ్, కోమల,కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ విలువలకు ప్రాధాన్యతనిచ్చే ప్రేమ ఆదర్శం

సృష్టిలో ప్రతి మనిషి జీవితానికి చాలా గొప్పగా పరిచయం అయ్యే బంధం ప్రేమ.మనిషి పుట్టుకతో మొదలైన జీవిత ప్రయాణంలో ప్రేమకు పాత్రుడు అవుతునే ఉంటాడు.మొదటగా ఎంతో అపూర్వమైన,ఆత్మీయమైన తల్లిదండ్రుల ప్రేమ,రక్తసంబంధీకులయిన అక్కచెల్లెల,అన్నదమ్ముల ప్రేమ ఇలా ఎంతో మంది ప్రేమను పోందుతాడు.సమాజంలో ఉన్న మనిషితో పాటు వేగంగా వయస్సు అంతకంటే వేగంగా ఆలోచన తీరు మారుతుంది.కాలగమనంలో పాఠశాల విద్య,కళాశాల విద్య,యూనివర్సిటీ చదువులు ఉన్నతమైన విద్యతో పాటు మనసు కోరే కొన్ని తెలియని వింత ఆలోచనల శిఖరమే ప్రేమ.నేటి సమాజంలో అమ్మాయి అందానికి మదనపడి మనసును విచ్ఛిన్నం చేసే ప్రేమ పయానిస్తుందని చెప్పవచ్చు. ప్రస్తుతం ఒక అమ్మాయి పై మొదలైన ప్రేమ తీవ్రమైన పరిస్థితులకు దారి చూపేనడక నేర్పిదాని చెప్పవచ్చు.దీనికి కారణాలు అనేకం.ఉన్నతమైన ఆలోచన శైలితో,మంచి నడవడిక కలిగిన ఇద్దరి మధ్య ప్రేమ జీవితాన్ని ఆనందమయం చేస్తోంది.అందమే లక్ష్యంగా కాకుండా అర్థం చేసుకూనే గొప్ప గుణం,బాధ్యతతో కూడిన ప్రవర్తన,కుటుంబ విలువలకు ప్రాధాన్యత ఇచ్చే వ్యక్తిత్వం కలిగిన ప్రేమ ఆదర్శంగా ఉంటుంది. కేవలం స్వార్థంతో కూడిన ఆలోచనాలతో ఎవరికి వారు వారి వారి అవసరాల కోసం ప్రేమ అనే పవిత్రమైన పదాన్ని ఆటబోమ్మలా వాడుకునే పరిస్థితి నేడు దాపరించింది. ఖచ్చితంగా ,నిర్ణయాత్మకమైన ఆలోచనాలు కరువై,మంచి సలహాలు ఇచ్చే ఆత్మీయులు కానరాక విపరీతమైన పోకడాలతో ఎంతో మంది యువతి ,యువకులు ప్రేమ అనే వలలో బందీలుగా మారి భవితను భారంగా మార్చుకుంటున్నారు.ప్రేమ ఎప్పుడూ గొప్పదే కానీ దానిని ఆస్వాదించే తీరు మారడం బాధకరం.అమ్మాయి మనసుతో పాటు ఆలోచనాలను,అభిరుచులను,పరిస్థితులను అర్థం చేసుకోవాలి. అదే విధంగా అబ్బాయి తీరును అమ్మాయి కూడా పూర్తి స్థాయిలో అవగహన చేసుకోవాలి.ఒకరిపట్ల ఒకరికి ఎంత ప్రేమ ఉంటుందో అంతకు మించిన రెట్టింపు నమ్మకం ఇరువురికి వారధిగా మారాలి.ప్రస్తుత సమాజంలో ప్రేమ అనే గొప్ప అనుభూతి మాటున పైశాచికత్వం,ఊరకలేస్తున్న అర్థంలేని ఉన్మాదం దాగి ఉంది.దానిని జాగ్రత్తగా గమనించాల్సిన బాధ్యత యువతపై ఉంది.మితిమీరిన ఆలోచనలతో ,గతి తప్పిన అలవాట్లతో అమ్మాయి ప్రేమను ఎలాగైనా పోందాలనే ఆశతో ఎంతటి సాహసానికైనా అడుగులు వేసి యువత ఆగం అవుతున్నారు.క్షణికావేశంతో ప్రాణం తీసుకోవడం,లేదా ప్రాణం తీయడం అనే సంఘటనలు సమాజంలో మానవీయ సంబంధాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఇరువురి ప్రేమికుల మధ్య ప్రేమతో పాటు అన్ని విషయాలను అర్థం చేసుకునే గుణం ప్రధానంగా ఉండాలి. దేశ వ్యాప్తంగా,రాష్ట్ర వ్యాప్తంగా ఏదో ఒక మూల అమ్మాయిలపై వయసుతో నిమిత్తం లేకుండా ప్రేమ పేరుతో ఎన్నో రకాల అఘాయిత్యాలు,దాడులు అతి క్రూరంగా జరుగుతున్నాయి.దీనికి ఆవేశం,అర్థం చేసుకూనే గుణం లేక పోవడం, అవగాహన లేకుండా క్షణికావేశంలో ఎలాంటి పనులు చేయడానికి అయిన యువకులు దిగజరుతుడడం బాధాకరం.సామాజికంగా ఎదురైనా ఎలాంటి సమస్యలైనా ధైర్యంగా ఎదుర్కొంటాంనే సత్తా కలిగి ఉండాలి. పరిస్థితుల ప్రభావం వల్ల అమ్మాయి కానీ అబ్బాయి కానీ ప్రేమించుకున్నా కూడా ప్రేమను పొందలేకపోతే ఒకరిపై ఒకరూ ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా, వారి ఇరువురి మంచిని ,ఎదుగుదలను అనునిత్యం కోరుకోవాలి.ద్వేషానికి,కోపానికి,ఆవేశానికి స్థానం ఇవ్వాకుండా జాగ్రత్త పడాలి. ఎంతో చదివి ,ఎన్నో విషయాలపై మంచి అవగహన,మేధస్సు ఉన్న యువతీయువకులు సైతం ప్రేమను పోంది కొందరు,పొందలేక కొందరు జీవితాలను నిర్వీర్యం చేసుకుంటున్నారు.ప్రేమ కన్నా జీవితం గొప్పది.జీవితంలో ఉన్న బంధాలు,బాధ్యతలు ఇంకా గొప్పవి.ప్రేమను ఎంతో పవిత్రంగా భావించి జీవితంలో గొప్పగా ముందుకెళ్లినప్పుడే ఆదర్శంగా, ఆచరణీయం వ్యక్తిత్వం మారుతుంది.అలాంటప్పుడు ఆ ప్రేమే మనసును మెచ్చుకుంటుంది.

-బండి.వంశీకృష్ణ గౌడ్
రంగయ్యపల్లి
రేగొండ
జయశంకర్ జిల్లా
9550837862

ప్రధాన రహదారి పక్కన రక్షణ వాల్ మాయం

ఆర్&బి శాఖ నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం

అశ్వాపురం, ఫిబ్రవరి 13 (నినాదం):
మండల పరిధిలోని బిజీ కొత్తూరు ఆర్ & బి ప్రధాన రహదారి పక్కన నిర్మించిన రక్షణ గోడ (ప్రొటెక్షన్ వాల్) కూల్చివేయబడిన ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. బిజీ కొత్తూరు వెంచర్ ఎదుట ఉన్న ఈ రక్షణ గోడను బెల్ట్ షాప్ నిర్వహణ సౌకర్యార్థం యజమాని కూల్చివేసి, అక్కడ రహదారిగా మట్టి పోసుకొని ఉపయోగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రధాన రహదారి పక్కన భద్రత కోసం నిర్మించిన గోడను అనుమతులు లేకుండా కూల్చివేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ వ్యవహారం మొత్తం జరుగుతున్నప్పటికీ ఆర్ & బి శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.“రక్షణ గోడ కూల్చివేయడానికి ఎవరి సమక్షంలో అనుమతి ఇచ్చారు? అసలు అనుమతి ఇచ్చారా లేదా?” అనే ప్రశ్నలు ప్రజల్లో ఉత్పన్నమవుతున్నాయి. మండలంలో ఆర్ & బి శాఖ ఉందా లేదా అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై ఆర్ & బి శాఖ అధికారులు ఏమి వివరణ ఇస్తారో, ఎలాంటి చర్యలు చేపడతారో వేచి చూడాల్సి ఉంది. ప్రజా ఆస్తుల పరిరక్షణలో అధికారుల నిర్లక్ష్యం పై ఉన్నతాధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు

డిఏఈ జాతీయ క్రీడల ముగింపు వేడుక..

ముఖ్య అతిథిగా మణుగూరు సింగరేణి జీఎం దుర్గం రామచందర్

అశ్వాపురం, ఫిబ్రవరి 13 (నినాదం):
మండల పరిధిలోని బారాజల కర్మాగారం హెచ్‌డబ్ల్యూపీఎం వేదికగా నిర్వహించిన 40వ వార్షిక డి.ఏ.ఈ జాతీయ క్రీడా పోటీలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. మంగళవారం గౌతమీ నగర్ కాలనీలోని ఏఈసీ పాఠశాల క్రీడా మైదానంలో ప్రారంభమైన ఈ పోటీలు నాలుగు రోజుల పాటు ఉత్సాహభరితంగా కొనసాగాయి.దేశవ్యాప్తంగా ఉన్న డి.ఏ.ఈ (ణవజ్ఞుతీఎవత్ శీట ౌశీఎఅఎ జుఅవతీస్త్రఎ) అనుబంధ సంస్థల నుంచి మొత్తం 8 జట్లు పాల్గొని వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభను కనబర్చాయి. క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని క్రీడాస్ఫూర్తిని చాటుకున్నారు. తుదిపోటీల్లో (ఎల్లోరా) జట్టు విజేతగా నిలవగా, (అజంతా) జట్టు రన్నరప్‌గా నిలిచింది. విజేతలకు ముఖ్య అతిథిగా హాజరైన మణుగూరు సింగరేణి జీఎం దుర్గం రామచందర్ బహుమతులు అందజేశారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు జట్టు భావన, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ,హెచ్‌డబ్ల్యూ జిఎం. జి శ్రీనివాస్, జగన్నాథ్ శర్మ, డీజీఎం (ఈఎస్); రఫీక్ అహ్మద్, డీజీఎం (యూ); మోహన్ కుమార్, డీజీఎం,పీ లక్ష్మీ దేవి, సీఏఓ లత, అడ్మో పి. కృష్ణ కాంత్, అడ్మో ఐఆర్ ప్రదీప్ మన్యం, కన్వీనర్, స్పోర్ట్స్ ఆర్గనైజింగ్ కమిటీ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది.

మంత్రి తుమ్మలను కలిసిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

దమ్మపేట, ఫిబ్రవరి 13(నినాదం): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య శుక్రవారం గండుగులపల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు కాసేపు ఆత్మీయంగా పలకరించుకున్నారు. అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాలతో పాటు పలు ప్రజా సమస్యలపై చర్చించుకున్నట్లు సమాచారం. నిరాడంబరతకు నిలువుటద్దంగా నిలిచే గుమ్మడి నరసయ్య మంత్రి తుమ్మల నివాసానికి రావడం స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఫోట్రు రంగారావు, మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, కె.వి సత్యనారాయణ, కాసాని నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు

కమలాపూర్ ఫిబ్రవరి 13 (నినాదం) :
మండలంలోని మర్రిపల్లిగూడెం,భీంపెల్లి గ్రామాల్లో శుక్రవారం పశు వైద్య ,పశు సంవర్ధక శాఖ ,పశుగణాభివృద్ధి సంస్థ-హనుమకొండ జిల్లా వారి ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ సశిబిరాలలో పాడి పశువులకి ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స, ఎదకు రాని పశువులకు చికిత్స, చూడి పరీక్షలు సాధారణ చికిత్సలు చేశారు.మర్రిపల్లి గూడెం గ్రామంలోని శిబిరం లో 113 పశువులకి వివిధ రకాల చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. భీంపల్లి గ్రామంలోని శిబిరంలో 88 పశువులకు చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కదురు కవిత తిరుపతి,వాసాల శ్రీనివాస్,పశువైద్యులు విక్రమ్, బాలకృష్ణ, సుప్రియ, ఎల్ ఎస్ ఎ ఎస్ సుమన్,గోపాలమిత్ర సిబ్బంది సాదిక్ ,కుమార్ , సూపర్వైజర్ వెంపటి రాజేశ్వర్‌రావు,పశువైద్య సిబ్బంది, గోపాలమిత్రులు ఎస్. శ్రీనివాస్, పి. చక్రపాణి,ఫార్మా కంపెనీ ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు అంగన్వాడి కేంద్రాలలో
ఆరోగ్య లక్ష్మి కమిటీ ఏర్పాటు
-11 మందితో కమిటీ ఏర్పాటు
-చైర్‌పర్సన్‌గా సర్పంచ్ పాలకూరి రమాదేవి

మునుగోడు, ఫిబ్రవరి 13 (నినాదం):
మునుగోడు గ్రామపంచాయతీ పరిధిలోని, అంగన్వాడి కేంద్రాలలో సర్పంచ్ పాలకూరి రమాదేవి 11 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ, పౌష్టికాహారం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టేందుకు అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామపంచాయతీల సర్పంచులకు ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించిన సంగతి అందరికీ తెలిసిన విషయమే దాని సందర్భంగా శుక్రవారం కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీకి నేను చైర్మెన్ గా 11 మంది సభ్యులను నియమించుకోవడం జరిగింది. కాబట్టి అంగన్వాడి కేంద్రాలలో, సరుకులు నాణ్యమైనవి పంపిణీ చేయాలని, బాలింతలకు సరైన భోజనం అందించాలని సూచనలు చేశారు. ఇలా సకాలంలో పౌష్టిక ఆహారాన్ని అందించిన ఎడల ఎలాంటి ఇబ్బందులు కూడా రావని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో, అంగన్వాడి టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, బాలింతలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

15న కుర్మపల్లిలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణం

చింతపల్లి, ఫిబ్రవరి 13 (నినాదం):
మండలంలోని కుర్మపల్లి గ్రామంలో కొలువుదీరిన జగజ్జనని శ్రీ కాళికామాత దేవి ఆలయ ప్రాంగణంలో శివరాత్రి పర్వదిన మహోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 15వ తేదీన శ్రీ గోవింద మాంబ సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ ముంజంపల్లి విద్యాధర్ చారి ఆధ్వర్యంలో ఏర్పాట్లు సిద్ధం చేశారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ వేడుకను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. లోక కల్యాణార్థం జరిగే ఈ దివ్య కళ్యాణాన్ని భక్తులందరూ కనులారా తిలకించి, స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరింది. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారు 17వ శతాబ్దానికి చెందిన పరమ పురుషులు, కాలజ్ఞానాన్ని బోధించిన యోగి, హేతువాది, సంఘ సంస్కర్త. ఆయన భవిష్యత్తులో జరిగే సంఘటనల గురించి అంచనాలను కలిగి ఉన్నారు, వీటిలో చాలా శతాబ్దాలుగా ప్రజలను ఆకర్షిస్తున్నాయని చెప్పవచ్చు. బ్రహ్మం మాట పొల్లు పోదని ఆనాటి నుంచి నేటి వరకు జరుగుతున్న దృష్టాంతాలను గమనించిన భక్తులు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి పట్ల అచంచల భక్తిశ్రద్ధలను కనబరచడం అతిశయోక్తి కాదు. ఈ నేపథ్యంలో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించడమే తమ అదృష్టమని ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ విద్యాధర తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

బీఆర్ఎస్ అభ్యర్థి సూగూరు మురళి సాగర్ విజయం

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 13 (నినాదం) వనపర్తి పట్టణంలోని గాంధీనగర్19 వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి సూగూరు మురళి సాగర్ కాంగ్రెస్ అభ్యర్థిఎల్ఐసి కృష్ణ యాదవ్ పై ఘన విజయం సాధించారు. మున్సిపల్ ఎన్నికల్లో 19వవార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ తరఫున సూగూరు మురళి సాగర్‌పోటీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎల్ఐసి కృష్ణ యాదవ్‌పోటీపడ్డారు. గత మున్సిపల్ ఎన్నికల్లో సూగురు మురళి సాగర్ బీఆర్ఎస్ తరఫునపోటీ చేసి ఓడిపోయారు. వచ్చేసారి ఎలాగైనా కౌన్సిలర్ గా గెలుపొందాలనేపట్టుదలతో అప్పటి నుండి వార్డులో పలు అభివృద్ధి పనులు చేశారు. ప్రజలుఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తూ వారికి దగ్గరయ్యారు. గతంలో ఓడిపోయిననేపథ్యంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూగూరు మురళీ సాగర్ కుబీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీకి నిలిపారు. శుక్రవారం జరిగిన ఫలితాల్లోబీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సూగూరు మురళీ సాగర్ కు 562 ఓట్లు రాగాకాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన ఎల్ఐసి కృష్ణ యాదవ్ కు 333 ఓట్లువచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థి సూగూరు మురళి సాగర్ 229 ఓట్ల మెజారిటీతో ఆయన ఘన విజయం సాధించారు. ఆయన గెలుపుతో వార్డులో కార్యకర్తలు, ప్రజలు బాణాసంచా కాల్చుతూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓట్లు వేసి గెలిపించిన వార్డు ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం, తెలంగాణ
14 ఫిబ్రవరి 2026

బిఆర్ఎస్ అభ్యర్థి కిడ్నాప్ నేపథ్యంలో ధర్నా..

మేయర్ పీఠంపై మల్లగుల్లాలు..

రసకందాయంలో కొత్తగూడెం ఫలితాలు

కాంగ్రెస్..22, సిపిఐకి 22, బిజెపి 1

6తో సత్తా చాటిన ఇండిపెండెంట్లు..

8తో పట్టు నిలుపుకున్న బిఆర్ఎస్

మ్యాజిక్ ఫిగర్‌కు చేరని ప్రధాన పార్టీలు..

హంగ్ ఏర్పడడంతో మారిన సమీకరణలు..

మేయర్ ఎన్నికపై సర్వత్రా ఆసక్తి..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి13(నినాదం): కొత్తగూడెం మున్సిపాలిటీ, పాల్వంచ మున్సిపాలిటీ, సుజాతనగర్ మండలంలోని 7 పంచాయతీలు కలిపి ఏర్పడిన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌కు తొలి సారి జరిగిన ఎన్నికలు ఎంతో రసవత్తరంగా మారాయి. 60 డివిజన్లుగా ఏర్పడిన కార్పొరేషన్‌కు ఈ నెల 11న ఎన్నికలు జరగ్గా, శుక్రవారం కౌంటింగ్ ప్రక్రియ చేపట్టారు. ఈ ఎన్నికల ఫలితాల్లో నువ్వా నేనా అన్నట్టుగా తలపడిన కాంగ్రెస్, సిపిఐ పార్టీలకు చెరి 22 స్థానాలు విజయం సాధించగా, బిఆర్ఎస్ పార్టీ 8 స్థానాలు విజయం సాధించింది. ఇండిపెండెంట్ అభ్యర్థులు 6 స్థానాలు గెలిచి సత్తా చాటగా, బిజెపి ఒక్క స్థానం సాధించి పరువు నిలుపుకుంది. ఇక కాంగ్రెస్ పార్టీ మద్దతుతో బరిలో నిలిచిన సీపీఐ(ఎం) రెండు స్థానాల్లో పోటీ చేసి ఒక స్థానం గెలుచుకుంది. దీంతో ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజార్టీ దక్కకపోవడంతో హంగ్ ఏర్పడింది. దీంతో కొత్తగూడెం రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. మేయర్ పీఠాన్ని హస్తం పార్టీనే కైవసం చేసుకుంటుందన్న భావనలో ఉన్న రాజకీయ నాయకులకు కార్పొరేషన్ వాసులు విభిన్న తీర్పు అందించి షాక్‌కు గురిచేశారు. దీంతో గూడెం రాజకీయాలు రసకందాయంగా మారాయి. తామంటే తాము మేయర్ పీఠం దక్కించుకునేందుకు మల్లగుల్లాలు పడుతున్నారు.

మేయర్ పీఠం దక్కేది ఎవరికి..!?

స్టేట్‌లో దోస్తీ చేస్తున్న సీపీఐ, కాంగ్రెస్ పార్టీలు ఎన్నికలు అప్పుడు మాత్రం కొత్తగూడెంలో పోటాపోటీగానే తలపడుతున్నాయి. అయితే అధికార కాంగ్రెస్ పార్టీ వల్లే సీపీఐ గెలించిందన్న భావనలో ఆ పార్టీ నేతలు ఉండగా, తమ బలం వల్లే గెలిచామన్న భావనలో సీపీఐ నేతలు ఉన్నారు. ఈ పొరపొచ్చాల నేపథ్యంలో రెండు పార్టీల క్యాడర్‌కు పడక పొత్తును పక్కన పెట్టి పోటీకి దిగాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో మేయర్ పీఠం తామే కైవసం చేసుకుంటామని ఈ రెండు పార్టీలు గట్టిగానే ప్రయత్నాలు చేయగా, ముఖ్య నేతలు సైతం ఒకరినొకరు విమర్శలు చేసుకున్నారు. బిఆరఎస్ పార్టీ సైతం అందుకు తనదైన శైలిలో పావులు కదిపింది. ఈ పరిణామాల నేపథ్యంలో వెల్లడైన ఫలితాలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీపీఐకి మద్దతు ఇవ్వడంతో మేయర్ పీఠం సీపీఐ చేపట్టే అవకాశాలు బలంగా ఉన్నాయి. అంతే కాకుండా ఇండిపెండెంట్ అభ్యర్థులు సైతం కీలకం కానున్నారు. ఎవరు ఎటువైపు ఉంటారో..?? మేయర్ పీఠం ఏ పార్టీ కైవసం చేసుకుంటుందో అన్న చర్చ ఇప్పుడు జిల్లాలో జోరుగా సాగుతోంది.

బిఆర్ఎస్ అభ్యర్థి కిడ్నాప్ కలకలం.. వనమా ధర్నా..

బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన 32వ డివిజన్ అభ్యర్థి గుగులోత్ రాంబాబు కిడ్నాప్‌కు గురయ్యాడంటూ మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావుతో పాటు ఆయన సతీమణి నాగమణి, పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు రాంబాబు ఇంటి వద్ద ధర్నాకు దిగారు. కాంగ్రెస్ పార్టీ వారు బలవంతంగా గుగులోత్ రాంబాబును కారులో ఎక్కించుకుని వెళ్లారని, వెంటనే రాంబాబును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఎంపి వద్దిరాజు రవిచంద్ర కూడా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ అనైతిక చర్యలకు పాల్పడుతోందంటూ విమర్శించారు. గెలవలేక ఇలాంటి దొంగ రాజకీయాలకు తెర తీసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా జిల్లా రాజకీయాలలో బిఆర్ఎస్ అభ్యర్థి కిడ్నాప్ ఘటన కలకలం సృష్టించింది.

సీపీఐ, కాంగ్రెస్ మధ్య ఫ్రెండ్లీ కాంటెస్ట్.. : పొంగులేటి

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీపోటీగా బరిలో నిలిచిన సీపీఐ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎన్నికల ఫలితాల అనంతరం గృహ నిర్మాణ, సమాచార, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తాము ఓడిపోలేదని, ఉమ్మడిగా 45 స్థానాలు కైవసం చేసుకున్నామని, సీపీఐ, కాంగ్రెస్ మధ్య ఫ్రెండ్లీ కాంటెస్ట్ మాత్రమే నడిచిందని, సీపీఐ ఎప్పటికీ తమ మిత్రపక్షమేనని ప్రకటించడంతో స్థానిక ప్రజానీకాన్ని మరింత ఆశ్చర్యానికి గురిచేసింది. ఎన్నికల ముందు విభేదించిన నేతలు, ఇప్పుడు పీఠం దక్కించుకునేందుకు మళ్లీ దోస్తీ కట్టబోతున్నట్టుగా పొంగులేటి వ్యాఖ్యానించడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. అయితే మేయర్ పీఠం దిక్కించుకునేందుకు అటు కాంగ్రెస్, సీపీఐ పార్టీలు వేరువేరుగా తమ గెలిచిన అభ్యర్థులను క్యాంపులకు తరలించగా, బిఆర్ఎస్ నేతలను సైతం అధిష్టానం ఖమ్మం పిలిపించింది. ఇండిపెండెంట్లు సైతం తమ వెంటే ఉన్నారంటూ ఈ రెండు పార్టీలు సైతం చెబుతుండగా, మేయర్ పీఠం ఎవరికి దక్కుతుందోనన్న చర్చ ఇప్పుడు జిల్లాలో రాజకీయ వేడిని పెంచింది.

అధికార పార్టీ వైపే.. కొడంగల్ ప్రజల తీర్పు

గతపాలనలోనూ ఇదే తంతు

12 వార్డులలో 10 కాంగ్రెస్,01 బిఆర్ ఎస్,01 ఎంఐఎం

బిజెపి, సిపిఐ 00

కొడంగల్, ఫిబ్రవరి 13(నినాదం): మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ప్రజలు అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టారు.కొడంగల్ మున్సిపల్ పరిధిలో మొత్తం 12 వార్డు లు ఉండగా కాంగ్రెస్ నుంచి 10 మంది అభ్యర్థులు విజయం సాధించగా,01 బిఆర్ ఎస్,01 ఎంఐఎం అభ్యర్థులు విజయం సాధించారు.

వార్డుల వారీగా..

ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ వేసిన ఆర్.జగదీశ్వర్ రెడ్డి (మున్సిపల్ మాజీ చైర్మన్)సమీప ప్రత్యర్థి గుల్షన్ ఎంఐఎం పై 149 ఓట్లతో విజయం సాధించారు.ఆర్.జగదీశ్వర్ రెడ్డి కి 439 ఓట్లు పోలవగా, గుల్షన్ కి 290 ఓట్లు పోలయ్యాయి.రెండవ వార్డు లో బిఆర్ ఎస్ అభ్యర్థి ఆర్ వాణిశ్రీ యాదవ్,సమీప ప్రత్యర్థి మంజుల పై 51 ఓట్లతో విజయం సాధించారు.ఆర్.వాణిశ్రీ యాదవ్ కి 405 ఓట్లు పోలవగా,మంజుల కి 354ఓట్లు పోలయ్యాయి.మూడో వార్డు లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన గొల్ల లక్ష్మమ్మ సమీప ప్రత్యర్థి సోనుభాయి పై 186 ఓట్లతో విజయం సాధించారు.గొల్ల లక్ష్మమ్మ కు 504 ఓట్లు పోలవగా సోనుభాయి కి 318 ఓట్లు పోలయ్యాయి.నాలుగో వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీచేసిన నందారం ప్రశాంత్ సమీప ప్రత్యర్థి గొల్లబాలరాజు పై 291 ఓట్లతో విజయం సాధించారు.నందారం ప్రశాంత్ కి 492 ఓట్లు పోలవగా గొల్ల బాలరాజు కి 201 ఓట్లు పోలయ్యాయి.ఐదవ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీచేసిన బాలమ్మ సమీప ప్రత్యర్థి నడిమింటి శానమ్మ పై 127 ఓట్లతో విజయం సాధించారు.బాలమ్మ కు 386 ఓట్లు పోలవగా, శానమ్మ కి 259 ఓట్లు పోలయ్యాయి.ఆరోవార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీచేసిన సయ్యద్ హమీద్ అలీ సమీప ప్రత్యర్థి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన పవన్ లాహోటి పై 199 ఓట్లతో విజయం సాధించారు.సయ్యద్ హమీద్ అలీ కి 343 ఓట్లు పోలవగా, స్వతంత్ర అభ్యర్థి పవన్ లాహోటి కి144 ఓట్లు పోలయ్యాయి.ఈ వార్డులో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులుగా,ఒకరు కాంగ్రెస్ అభ్యర్థి గా, మరొకరు సిపిఐ పార్టీ అభ్యర్థి గా పోటీచేశారు.ఏడవ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా ఎం.కృష్ణం రాజు, సమీప ప్రత్యర్థి కె.వెంకటయ్య పై 591 ఓట్లతో విజయం సాధించారు.కృష్ణంరాజుకు 795 ఓట్లు పోలవగా స్వతంత్ర అభ్యర్థిగా బిఆర్ ఎస్ మద్దతుతో బరిలో నిలిచిన కె.వెంకటయ్యకు 204 ఓట్లు వచ్చాయి.ఎనమిదో వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీచేసిన మెగావత్ శంకర్ నాయక్ సమీప స్వతంత్ర అభ్యర్థి కాట్రావత్ పూజ పై 25 ఓట్ల తో విజయం సాధించారు.మెగావత్ శంకర్ కి246 ఓట్లు పోలవగా పూజ కి 221 ఓట్లు పోలయ్యాయి.ఈవార్డులో కాంగ్రెస్ నుంచి ఒకరు, బిఆర్ ఎస్ నుంచి ఒకరు ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులుగా మొత్తం నలుగురు అభ్యర్థులు బరిలో నిలిచారు.తొమ్మిదో వార్డు నుంచి ఎంఐఎం పార్టీ అభ్యర్థి గా పోటీచేసిన సనా అఫ్రీన్ సమీప ప్రత్యర్థి మంజుల పై 27 ఓట్లతో విజయం సాధించారు.సనా అఫ్రీన్ కి 302 ఓట్లు పోలవగా, మంజుల కి 275 ఓట్లు పోలయ్యాయి.పదవ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీచేసిన కూశగారి రాజశేఖర్ సమీప ప్రత్యర్థి పై 304 ఓట్లతో విజయం సాధించారు.రాజశేఖర్ కి 440 ఓట్లు పోలవగా, చంద్రశేఖర్ కి 136 ఓట్లు పోలయ్యాయి.పదకొండో వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా బత్తుల అనిత సమీప ప్రత్యర్థి జి.మంజుల పై 370 ఓట్లతో విజయం సాధించారు.అనిత కు 495 ఓట్లు పోలవగా, మంజుల కి 125 ఓట్లు పోలయ్యాయి.పన్నెండో వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీచేసిన ఎస్.సుష్మ సమీప ప్రత్యర్థి బుడ్డ శ్రావణి పై 133 ఓట్లతో విజయం సాధించారు.సుష్మ కి 341 ఓట్లు పోలవగా, శ్రావణి కి 208 ఓట్లు పోలయ్యాయి.

జంగమయ్యకు వెండి అడ్డనామాల బహుకరణ

• మహాశివరాత్రి వేడుకల సందర్భంగా నల్లబెల్లిలో భక్తుల రద్దీ

నల్లబెల్లి, ఫిబ్రవరి 13 (నినాదం): వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం లో శుక్రవారం భక్తి పారవశ్య వాతావరణం నెలకొంది. కోరిన కోరికలు తీర్చే జంగమయ్యగా భక్తుల విశ్వాసాన్ని పొందిన రాజరాజేశ్వర స్వామివారికి దాతలు వెండితో తయారుచేసిన అడ్డనామాలను సమర్పించారు.మండల కేంద్రానికి చెందిన, గతంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవోగా పనిచేసి పదవీ విరమణ పొందిన సిరుప లింగమూర్తి -- ప్రమీల దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి వెండి అడ్డనామాలను భక్తిశ్రద్ధలతో బహుకరించారు. ఆలయ ఆవరణలో వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.అనంతరం దాతల కుటుంబ సభ్యులను దేవాలయ చైర్మన్ గందె శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా, మురికి మనోహర్ రావు, దేవాలయ అర్చకులు పెందోట మురళి మోహనాచారి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. దాతల సేవలను ప్రశంసిస్తూ భక్తులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గందె వెంకటేశ్వర్లు, గోనెల నరహరి, సిరుప శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు.మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని ఇతర శివాలయాల్లోనూ ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. గుండ్లపాడు రాజరాజేశ్వర స్వామి దేవాలయం, మేడపల్లి శివాలయాలకు ఉదయం నుంచే భక్తులు తరలివస్తున్నారు. ఆదివారం జరిగే మహాశివరాత్రి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. భక్తులకు తాగునీరు, ప్రసాదాల పంపిణీ, క్యూలైన్ల ఏర్పాట్లు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

శుభకార్యానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే

నల్లబెల్లి,ఫిబ్రవరి 13 (నినాదం): వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోపద్మపురం/ కన్నారావుపేట,గ్రామంలో శుక్రవారం ఆధ్యాత్మిక వాతావరణంలో నూతన వస్త్ర, ఫల--పుష్పాలంకరణ ఒడి నింపుట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ మాజీ ఉపసర్పంచ్ తుర్స స్వప్న-- అశోక్ దంపతుల పుత్రిక అక్షయకు సంప్రదాయ పద్ధతుల్లో ఈ వేడుకను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చిన్నారిని ఆశీర్వదిస్తూ ఆమె భవిష్యత్తు విద్యాభ్యాసంలో, వ్యక్తిత్వ వికాసంలో ఉత్తమంగా ఎదగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులను అభినందిస్తూ, ఇలాంటి శుభకార్యాలు సమాజంలో ఆనందాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.సాంప్రదాయ వేడుకలో భాగంగా చిన్నారికి నూతన వస్త్రాలు అర్పించి, ఫలాలు, పుష్పాలతో ఒడి నింపి ఆశీస్సుల,అందజేశారు. బంధుమిత్రులు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు. వేడుక సందర్భంగా సాంప్రదాయ వాతావరణం నెలకొని ఉత్సాహభరితంగా కొనసాగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి, సర్పంచ్ పల్నాటి మూర్తి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మాడిశెట్టి రవి తదితర గ్రామ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళా సంఘాల ప్రతినిధులు హాజరై కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. గ్రామంలో స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ వేడుక సామాజిక ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది.

మద్ది మేడారానికి నేరుగా ఆర్టీసీ బస్సు

నర్సంపేట డిపో నుంచి రోజూ రెండు వేళల సేవలు

భక్తులకు, గ్రామీణ ప్రజలకు ప్రయాణ సౌలభ్యం

నల్లబెల్లి,ఫిబ్రవరి 13 (నినాదం): వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల పరిధిలో నాగరాజు పల్లి శివారులో ఉన్న మద్ది మేడారం ఆలయానికి భక్తుల రాకపోకలు సౌకర్యవంతంగా ఉండేందుకు నర్సంపేట టీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ కె ప్రసన్న లక్ష్మి ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. పెరుగుతున్న భక్తుల రద్దిని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మద్ది మేడారం ఆలయ ప్రధాన పూజారి శెట్టి నాగరాజు టెంకాయ కొట్టి బస్సు సేవలను ప్రారంభించారు. నర్సంపేట డిపో మేనేజర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, భక్తులు సౌకర్యవంతంగా ప్రయాణించేందుకు ఈ సేవలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రభుత్వ రవాణా సంస్థగా ప్రజలకు అందుబాటు ధరలో, భద్రతతో కూడిన ప్రయాణ సౌకర్యం కల్పించడం తమ బాధ్యత అని పేర్కొన్నారు.ఈ బస్సు నర్సంపేట నుంచి వయా ఇటికాలపల్లి, రుద్రగూడెం, నాగరాజుపల్లి, మద్ది మేడారం, స్టేజి కొండాపురం వరకు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం రెండు సార్లు నడవనుంది. ఈ మార్గంలో ఉన్న పలు గ్రామాల ప్రజలకు నేరుగా రవాణా సౌకర్యం లభించనుంది. ప్రత్యేకించి పండుగలు, జాతరల సమయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ఈ బస్సు సేవలు ఎంతో ఉపయోగకరంగా మారనున్నాయి.గ్రామస్తులు ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ప్రయాణికుల సంఖ్యను బట్టి అదనపు సర్వీసులు నడపాలని కోరారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని మార్గాల్లో సర్వీసులు విస్తరించేందుకు కృషి చేస్తామని డిపో అధికారులు తెలిపారు.